మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

సోమవారం 25 మార్చి 2024 పేజీలు 8

## సాంప్రదాయ పద్ధతులలో హెూలీ పండుగను నిర్వహించుకోవాలి

**- జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి**



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** నేడు సాంప్రదాయ పద్ధతులలో హెూలీ పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి జిల్లా ప్రజలకు సూచించి, జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చట్టరీత్య నేరమని తెలిపారు. జిల్లా ప్రజలు సురక్షితమైన రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. యువత హెూలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లల కార్యక్రమాలను గమనిస్తూ వారికి సరైన పద్ధతిని తెలియజేయాలని పేర్కొన్నారు. వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, లాంటివి యువత మానుకోవాలని తెలిపారు.

# చెరుకుపల్లి గోడౌన్‌లో

# భారీ అగ్ని ప్రమాదం

**- షాక్ సర్క్యూట్‌తో దగ్ధమైన ఆయిల్ సాల్వేన్ ప్లాంట్ - ట్రాక్టర్ దగ్ధం, మంటల్లో మిషనరీ, షెడ్ - రూ॥ 2 కోట్ల నష్టం**





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి 15 కి.మీ. దూరంలో ఉన్న చెరుకుపల్లి గోడౌన్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. శనివారం రాత్రి 10:30 గం॥ల ప్రాంతంలో షాక్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికుల కథన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కోడూరు శివారులో రాంరెడ్డి గూడెం వద్ద చెరుకుపల్లి ఆగ్రో ప్రొడక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరి ఉంది. అయిల్ సాల్వేన్ ప్లాంట్‌లో ఉన్న సామాగ్రి అంతా అగ్నికి ఆహుతి అయింది. గోడౌన్ ప్రక్కనే ఉన్న విద్యుత్ ఫ్యానల్ బోర్డ్ డిస్ కనెక్ట్ కావడంతో షాక్ సర్క్యూట్ జరిగినట్లు అనుమానిస్తున్నారు. ఊహించని రీతిలో అగ్ని ప్రమాదం జరగడంతో ప్లాంట్లో ఉన్న సమాగ్రి మంటలో కాలి బుడిద అయింది. అదే విధంగా మిషనరీ, షెడ్ మంటల్లో కాలి నష్టం వాటిల్లింది. షెడ్ పై భాగంలో ఉన్న సోలార్ ఫ్యానల్ దెబ్బ తిన్నాయి. ఫ్లాంట్ ఆవరణలో నిలిచి ఉన్న ఓ టాక్టర్ మంటలల్లో చిక్కుకొని 100 శాతం కాలిపోయింది. అగ్ని ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకున్న ప్లాంట్ యజమాని చెరుకుపల్లి రాజేశ్వర్ ఫైర్ ఇంజన్ అధికారులకు, పోలీసులకు తెలియజేశారు. దీంతో మహబూబ్‌నగర్, జడ్చర్ల ప్రాంతాల నుండి రెండు అగ్ని మాపక వాహనాలు ఇక్కడికి వచ్చి మంటలను అదుపులోకి తెచ్చాయి. ఇదిలా ఉండగా ఊహించని రీతిలో షాక్ సర్క్యూట్ వల్ల జరిగిన ఈ ప్రమాదంలో దాదాపు 2 కోట్ల రూపాయాలు నష్టం వాటిల్లిందని బాదిత ప్లాంట్ యజమాని చెరుకుపల్లి రాజేశ్వర్ తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ రంగనాథుని రథోత్సవం





**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీ రంగనాథ ఆలయం నందు... శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి రథోత్సవ వేడుకలు చాలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి గారు మరియు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి మరియు శ్రీ రంగనాయక ఆలయ సంస్థానాదీశులు శ్రీ శ్రీ రాజా కృష్ణదేవరావు మరియు జిల్లెల్ల ఆదిత్య రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీ రంగనాయక స్వామి ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి..., తధానంతరం సంస్థానాదీషులు రాజా కృష్ణదేవరావ్ మరియు ముఖ్య అతిథులు రథోత్సవ గొలుసు పట్టి లాగి ఈ యొక్క రథోత్సవమును ప్రారంభించారు. ఈ యొక్క రథోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో రథోత్సవంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి, మండల నాయకులు బీరం రాజశేఖర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నా గౌడ్, శ్రీరంగాపూర్ టౌన్ అధ్యక్షులు కుమ్మరి గోవిందు, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా కళ్యాణ్ రావు జన్మ దిన వేడుకలు.



**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల కేంద్రం లోని వాల్మీకి చౌరస్తా లో కే.యం.ఆర్.ట్రస్టు చైర్మన్ కొత్త కళ్యాణ్ రావు, జన్మ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలో కళ్యాణ్ రావు,కుమారుడు అన్ను రావు,పాల్గొని కేక్ కటింగ్ చేసి,చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి అన్ను రావు,తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్ యాదవ్,లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో ఎన్నో నీరు పేద కుటుంబాల ను అదుకున్న వ్యక్తి కళ్యాణ్ రావు,అని మండలం లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు.ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,శ్రీ రామ్ రెడ్డి,ఆకుల వెంకటేష్,లక్ష్మి నారాయణ,శివ మల్లయ్య, సుధాకర్ నాయుడు,మోహన్ యాదవ్,గంగాధర్ యాదవ్,జగదీష్,తదితరులు, పాల్గొన్నారు.

## ఎంపీటీసీ భాగ్యశ్రీని పరామర్శించిన సంఘం జిల్లా అధ్యక్షులు రఘునాథ్



**పాలమూరు మేజర్ న్యూస్ :** అనారోగ్య సమస్యలతో మహబూబ్నగర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నవాపేట మండలం అమ్మాపూర్ ఎంపీటీసీ భాగ్యశ్రీ నర్సింహులును తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల సంఘం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు అంకెల రఘునాథ్ ఆదివారం పరామర్శించారు. భాగ్యశ్రీ ఆరోగ్యం స్థితిగతులు తెలుసుకున్న అనంతరం మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.

## మాజీ సర్పంచ్ కృష్ణ చేరికతో సీనియర్ కాంగ్రెస్ నాయకుల వ్యతిరేక పవనాలు.



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని పోమాల గ్రామపంచాయతీ నిధుల్లో నుంచి పోమల్ మాజీ సర్పంచ్ కృష్ణయ్య గ్రామపంచాయతీ నిధుల్లో నుంచి 35 లక్షల పై చిలుకు నిధులను దుర్వినియోగానికి పాల్పడ్డాడు అట్టి వ్యక్తిని పార్టీలోకి ఎలా జాయిన్ చేసుకుంటారు కావున ఇలాంటి వ్యక్తి వల్ల పార్టీకి భారీ నష్టం జరుగుతుంది కావున ఇలాంటి వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ నుంచి తొలగించాలని కోరుతున్నాం అని సోషల్ మీడియాలో పోస్ట్ చేసారు.

## కల్వరి ఎంబీచర్చి కౌన్సిల్ ఆధ్వర్యంలో పాం సండే వేడుకలు



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని కల్వరి మెన్నోనైట్ బ్రదరన్ చర్చి కౌన్సిల్ ఆధ్వర్యంలో పాం సండే (మట్టల ఆదివారం) వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు ఈతమట్టలతో ఊరేగింపు శాంతి ర్యాలీ నిర్వహించారు. ముందుగా కల్వరి చర్చి ప్రధాన ద్వార నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పాతబస్టాండ్, క్లాక్ టవర్, అశోక్ టాకీస్ చౌరస్తా, ఆర్టీసీ బస్టాండ్, తెలంగాణ చౌరస్తా వరకు క్రీస్తు గీతాలు ఆలపిస్తూ కొనసాగింది. కార్యక్రమంలో ఎంబీ చర్చి చైర్మన్, సీనియర్ పాస్టర్ రెవరెండ్ ఎస్.వరప్రసాద్, వైస్ చైర్మన్ బీఐ.జేకబ్, కార్యదర్శి జేఐ.డేవిడ్, కోశాధికారి టీఏ. స్టీవెన్, సహాయ కోశాధికారి టైటన్ రాజేందర్, సంఘ కార్యవర్గం పాల్గొన్నారు.

# తల్లి వర్ధంతి సందర్భంగా... తనయ అన్నదానం..

**- ఆశ్రమంలో అన్నదానం నిర్వహించిన అమ్మగల్ల బాల్ రాజ్**



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** తన తల్లి వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన అమ్మగళ్ల బాల్ రాజ్ జడ్చర్ల పట్టణ శివారులోని శ్రీ సత్యేశ్వర సేవా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్ రాజ్ మాట్లాడుతూ తన తల్లి అమ్మగల్ల సిద్ది జంగమ్మ పేరిట మానసిక దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించానని పేర్కొన్నారు. తన తల్లి ఆత్మ శాంతికై ప్రతి యేటా ఓ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని బాల్ రాజ్ తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బాల్ రాజ్ ను ఆశ్రమ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.

# ఎంపీటీసీల ఆత్మగౌరవాన్ని కాపాడే వ్యక్తులని ఎమ్మెల్సీగా గెలిపించాలి

**- ప్రలోభాలు క్యాంపు రాజకీయాలకు దూరంగా ఉండాలి - తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల సంఘం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు అంకిల రఘునాథ్**

**పాలమూరు మేజర్ న్యూస్ :** రాజకీయాలకు అతీతంగా ఎంపీటీసీల ఆత్మ గౌరవాన్ని కాపాడే వ్యక్తులని స్థానిక సంస్థల్లో ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల సంఘం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు అంకిళ్ల రఘునాథ్ కోరారు. ఆదివారం ఆయన సూర్య దినపత్రిక తో మాట్లాడారు. గతంలో అనేక రాజకీయ పార్టీలు ఎంపీటీసీల ఆత్మగౌరవాణి కాపాడుతామని ప్రగల్బాలు పలికి ఆచరిలో అమలు చేసేలా చూడలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ఎన్నికల అప్పుడు మాత్రమే ఎంపీటీసీల సమస్యలను పరిష్కరిస్తామని విస్మరించే పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపిటిసిలను కోరారు. ప్రలోభాలు, క్యాంపు రాజకీయాలకు ఎంపీటీసీలు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీటీసీల సమస్యల పరిష్కారం కోసం ధైర్యంగా ముందుకు వచ్చే వారికి సంఘం నుండి ఆహ్వానం పలుకుతున్నామన్నారు. గ్రామీణ ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి 73,74వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం ఆర్టికల్ 243 11వ షెడ్యూల్ లో పేర్కొన్న 29 అంశాలను చట్టబద్ధంగా రాజ్యాంగబద్ధంగా ఎంపీటీసీలకు నిధులు ఇవ్వాలని కోరారు. గ్రామపంచాయతీ మండల కేంద్రంలో సముచిత స్థానం కల్పించేలా ప్రత్యేక గది, కుర్చీ టేబుల్ ఏర్పాటు చేయాలని, అదనంగా 50 శాతం వేతనం పెంచాలని, అభివృద్ధినిధుల్లో ప్రతి ఎంపిటిసిలకు ఏట 20 లక్షలు కేటాయించాలని, మండల గ్రామ అభివృద్ధి కమిటీల్లో ఎంపీటీసీలను సభ్యులుగా నియమించాలని, మండల పరిషత్ పాఠశాలలో ఎంపీటీసీలను చైర్మన్గా నియమించాలని డిమాండ్ల సాధన కోసం ఎంపీటీసీల సంఘం నిరంతరం పోరాడుతుందన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు - ఎస్సై ఆర్ శేఖర్



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల కమిషన్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఆర్. శేఖర్ తెలిపారు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ప్రజలు ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు 50 వేల రూపాయల కంటే ఎక్కువ నగదును తీసుకెళ్లేవారు తప్పకుండా తగిన ధ్రువపత్రాలు వెంట ఉండాలని అన్నారు లేనియెడల అట్టి నగదు డబ్బులను సీజ్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు రాజకీయ పార్టీలు ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించరాదని ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లయితే చట్టప్రకారంగా వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై ఆర్ శేఖర్ తెలిపారు సోషల్ మీడియాలో అభ్యంతరకరంగా విద్వేష పూరిత రెచ్చగొట్టే సందేశాలను పోస్ట్ చేసిన వారి పైన వాట్సాప్ గ్రూపు అడ్మిన్ ల పైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు ఎన్నికల నియమా వళికి లోబడి ప్రతి ఒక్కరు నడుచుకుంటూ పోలీసు శాఖకు సహకరించాలని ఎస్సై ఆర్ శేఖర్ కోరారు.

## డైట్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డైట్ కళాశాలలో 2004- 2006 నాటి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో డైట్ కళాశాల ఉపాధ్యాయ బృందం, విశ్రాంత ఆధ్యాపకులు జగపతిరావు శర్మ లక్ష్మీనారాయణ స్వర్ణలత పాపయ్య లియాకతాళి నిస్సార్ మహబూబ్నగర్ జిల్లా విద్యాధికారి రవీందర్,గద్వాల జిల్లా విద్యాధికారి సిరాజుద్దీన్, సూపరెంటెంట్ రామకృష్ణారావు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. విద్యా ప్రాముఖ్యత ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. పూర్వ విద్యార్థులు గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

# దిటిపల్లి డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి పోరాట వేదిక నూతన కమిటీ ఎన్నిక



**పాలమూరు మేజర్ న్యూస్ :** దీవిటిపల్లి డబుల్ బెడ్ రూమ్ అభివృద్ధి పోరాట వేదిక నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సురేందర్ రెడ్డి, కడియాల మోహన్ తో తోపాటు మరికొంతమందిని ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దీవిటి పల్లి డబల్ బెడ్ రూం దగ్గర ఉన్నటు వంటి సమస్యలు పరిస్కారం కొరకు ఈ కమిటీ పోరాటం చేస్తుందన్నారు. 1024 ఇండ్లల్లో 1500 మంది నివాసం ఉన్న రేషన్ షాప్, అంగన్వాడి సెంటర్, పాఠశాల లేదని, రోడ్డు అస్తవ్యస్థంగా ఉందన్నారు.మంచి నీటిసమస్య తీవ్రంగా ఉందని, డ్రైనేజి,వీదిలైట్స్ సమస్యలు ప్రజలను వేధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వేదిక ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తాటికొండ రాములు, ఉపాధ్యక్షులు అంబదాస్, వర్థ గాలన్న, రాజ్ కుమార్, సహాయ కార్యదర్శు లు గడ్డమిది గోపాల్, ప్రశాంత్, వెంకటేష్ గుప్త, యాదగిరి, సలహా దారులు నల్లవెల్లి కురుమూర్తి, కేశవులు, రామ్మోహన్, రాఘవేందర్ గౌడ్, కోశాధికారి రవిశంకర్, ఉప కోశాధికారి వాజేందర్, కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డులో రైతులకు తక్ పట్టీలు ఇవ్వాలి

**- మార్కెట్ సూపర్ వేజర్ శ్రీనివాసులు....**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో కమిషన్ ఏజెంట్లు రైతులకు సాదా చిట్టీలు ఇవ్వద్దని, తక్ పట్టీలు మాత్రమే ఇవ్వాలని మార్కెట్ సూపర్ వేజర్ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం మార్కెట్ యార్డులో ఆయన క్రయ విక్రయాలను పరిశీలించి మాట్లాడుతూ సాదా చిట్టి లను ఉపయోగిస్తూ రైతులను ఇబ్బందుల గురి చేయొద్దన్నారు, తక్ పట్టిలు మాత్రమే ఉపయోగించాలని ఆయన సూచించారు, ఈ విషయంపై కమిషన్ ఏజెంట్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు శ్రీనివాసులు తెలిపారు. అదేవిధంగా మార్కెట్ కు రైతులు తీసుకువచ్చే ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి మోసాలకు పాల్పడిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట మార్కెట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఘనంగా మట్టల ఆదివారం...



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని వార్కంటిన్ మెమోరియల్ ఎంబి చర్చ్ లో ఆదివారం మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు. దీంట్లో భాగంగా పాస్టర్ రెవరెండ్ జేబీ రాజు ఆధ్వర్యంలో సంఘ సభ్యులు ఖర్జూరపు మట్ట, ఈత మట్టలు చేత పట్టుకొని పట్టణ పురవీధుల్లో ఏసు క్రీస్తుకు జేజేలు పలుకుతూ, ర్యాలీ నిర్వహించారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ఆరాధన చేపట్టారు. జేబీ రాజు మట్ట వాక్య సందేశం ఇచ్చారు. సంఘ వైస్ చైర్మన్ స్టీవెన్ సన్ ప్రేమ విందును ఏర్పాటు చేశారు. పట్టణ పరిసర ప్రాంతాలలోని చర్చిలలో మట్టల ఆదివారం ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు జగదీష్, సురేష్ బాబు, ఇజ్రాయిల్ , జ్యోతి పాస్టర్ అమ్మ, పద్మ , వైడూర్య, యూత్ సెక్రటరీ నందు, జాయ్, సండే స్కూల్ టీచర్ తదితరులు ఉన్నారు.

## ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి
## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుష్యంత్ రెడ్డి



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** రంజాన్ పవిత్ర మాసంలో ఇఫ్తార్ విందులు హిందూ ముస్లింల మధ్య సోదర భావాన్ని పెంపొందిస్తాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుష్యంత్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలోని స్థానిక ఎంపిటిసి మహమ్మద్ గౌస్ ఇంటి వద్ద ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో దుష్యంత్ రెడ్డి పాల్గొన్నారు సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 రోజులపాటు ముస్లిం సోదరులు కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారన్నారు ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు అన్ని మతాల్లో చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు అనంతరం ముస్లిం సోదరులు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మహమ్మద్ గౌస్ రబ్బాని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి నాయకులు రాజారెడ్డి మల్లికార్జున్ రెడ్డి జహంగీర్ మహబూబ్ వంశి చందర్ రెడ్డి వంశీకృష్ణ అశోక్ కుమార్ పర్వతాలు సత్తయ్య జహీర్ లక్ష్మారెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ వర్ధంతి



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శనివారం అమరవీరుల దినోత్సవం సందర్భంగా యావత్ భారతదేశం భగత్ సింగ్, సుక్ దేవ్, రాజ్ గురు, స్వాతంత్ర సమరయోధులకు స్మరించుకుంటూ వారి వర్ధంతిని శనివారం కౌకుంట్ల మండల కేంద్రంలోని కొవ్వొత్తులతో ప్రదర్శన చేస్తూ, నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భగత్ సింగ్ త్యాగానికి పోరాటానికి దేశభక్తికి ఎంతో స్ఫూర్తి, ఆయన అతి చిన్న వయసులోనే ఉరిశిక్ష పడిన స్వాతంత్ర యోధులలో ఆయన ఒకరు. భగత్ సింగ్ ఎంతో మందిని ఉద్యమంలో పాల్గొనేలా చేశారు. ఇప్పటికీ ఆయన జీవిత చరిత్ర బుక్స్ ఎక్కడ కనిపించినా విక్రయించి యువత చదవడానికి ఆయన గురించి తెలుసుకోవడానికి ఎంతో ఆసక్తి చూపుతున్నారని, ప్రజాపంతా సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి, పీహెచ్ రామచందర్, మండల కార్యదర్శి సాంబశివుడు, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు, మహిళలు, ఆయా ,మధ్యాహ్న భోజన కార్మికులు, రైతులు, కార్మికులు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకులను వీలైనంత తొందరగా ఎస్టీ జాబితాలో చేర్చాలి
### - సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి, ఎంపీ అభ్యర్థి
### మల్లు రవిని కలిసిన రాష్ట్ర వాల్మీకి సంఘం నాయకులు





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డిని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని రాష్ట్ర వాల్మీకి సంఘం నాయకులు గట్టు తిమ్మప్ప, పెద్దమందడి మాజీ వైస్ ఎంపీపీ సాక వెంకటయ్య, గట్టు చిన్న తిమ్మప్ప లు ఆదివారం హైదరాబాద్‌లో కలిసి వారిని శాలువాతో సన్మానించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వాల్మీకిల సమస్యలను వారి దృష్టికి తీసుకురావడం జరిగిందని రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న వాల్మీకి సమస్యలను పరిష్కరించి తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని వారు కోరారు. పార్లమెంట్‌లో వాల్మీకుల కులం పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని వారు కోరినట్లు పేర్కొన్నారు.

# ఉపాధి హామీలో అడ్డు అదుపు లేని అక్రమాలు

**- పామిరెడ్డిపల్లిలో ఏపీవో సంతకం ఫోర్జరీ - గుట్టుగా విచారణ జరిపిన ఎంపీడీవో**
**- విషయం బయటికి పొక్కకుండా జాగ్రత్తలు - పోనీలే వదిలేద్దామని ఏపీవో సర్దుబాటు**
**- ఏపీవో సంతకం కాదని 8 మస్టర్లను అదనంగా చేర్చి ఈజీఎస్ కంప్యూటర్ విభాగానికి పంపిన వైనం**

**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** ఉపాధి హామీలో ఎన్ని సంస్కరణలు , ఎన్ని విజిలెన్స్ శాఖలు పని చేసినా అవినీతి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఏడాది, రెండు సంవత్సరాలకు ఒకసారి సామాజిక తనిఖీ అంటూ ఊర్ల మీద పడి విచారణలు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అక్రమాలను అధికారులు గుర్తించలేకపోతున్నారు. దీంతో ప్రభుత్వ ధనం లూటీ కాగా అటు కూలీలకు , ఇటు రైతులకు మేలు జరగకపోగా క్షేత్రస్థాయిలో లక్షలు , కోట్లు అక్రమార్కుల జేబుల్లోకి వెళ్తున్నాయి. ఇదే తంతు వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే గత రెండు వారాల క్రితం గ్రామంలో ఓ రైతు పొలంలో ల్యాండ్ లెవలింగ్ పనులు చేస్తున్న ఉపాధి కూలీల దగ్గరికి తనిఖీ కోసం ఏపీవో సురేష్ వెళ్లారు. అతను తనిఖీ కోసం వెళ్లినప్పుడు క్షేత్రస్థాయిలో పనులు చేస్తున్న కూలీల వివరాలను నమోదు చేస్తు సంతకం చేసి వచ్చాడు. ఇదిలా ఉండగా ఏపీవో సంతకం చేసిన మస్టర్ షీట్‌ను తీసివేసి అదే స్థానంలో 8 మంది కూలీలను అదనంగా నమోదు చేసిన ఉపాధి హామీలో పని చేసే ఓ వ్యక్తి ఏపీవో సంతకాన్ని ఫోర్జరీ చేశారు. ఆ పేపర్‌ను ఈజీఎస్ కంప్యూటర్ సెక్షన్‌కు పంపారు. దీంతో ఏపీవోకు అనుమానం వచ్చి ఆ పేపర్‌ను సంతకాన్ని పరిశీలించగా ఫోర్జరీ చేసినట్లుగా తేలడంతో ఆయన వెంటనే ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. ఏపీవో ఫిర్యాదు స్వీకరించిన ఎంపీడీవో గ్రామంలో విచారణ జరిపారు. ఈ విచారణను ఎవరికి కూడా తెలియపరచలేదు. అటు మీడియాకు తెలియకుండా జాగ్రత్తపడ్డారు. ఈ విషయంపై ఎంపీడీవోను వివరణ కోరేందుకు ఫోన్‌లో సంప్రదించగా ఆమె ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఏపీవో సురేష్ మాట్లాడుతూ... పోనీలే సార్ వదిలేద్దామంటూ సర్దుకువచ్చారు. తప్పు చేసిన ఆ వ్యక్తికి ఎంపీడీవో షోకాజ్ నోటీస్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో ఇదే తంతు కొనసాగుతున్నప్పటికీ ఎవరు ఏమీ చేయలేకపోవడం వెలుగు చూసిన తప్పులో కూడా అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరించి తప్పులను సమర్థించడం వల్ల ఉపాధి హామీలో అక్రమాలను ఎవరు కూడా అడ్డుకోలేకపోతున్నారు అనే విమర్శలు ఉన్నాయి. అధికారులు జిల్లా కలెక్టర్ ఈ ఫోర్జరీ వ్యవహారంపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి మరి.

# రసబసగా కాంగ్రెస్ చేరికల సమావేశం

**- ప్రతిపక్షంలో ఉండగా కేసులు పెట్టి వేధించిన వారిని ఎలా కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటారు**
**- రంగాపూర్‌లో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ముందు కార్యకర్తల బాహాబాహీ**
**- అసభ్య పదజాలంతో దూషించుకున్న కార్యకర్తలు**
**- చేరికలను అర్ధాంతరంగా నిలిపివేసి వెనుదిరిగిన చిన్నారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పదేళ్ల పాటు అధికార బీఆర్ఎస్ పార్టీలో అందినకాడికి దోచుకుని తిన్న నాయకులు కార్యకర్తలు తాము ప్రతిపక్షంలో ఉండగా తమపై అక్రమ కేసులు పెట్టి వేధించారు. ఎన్నో ఇబ్బందులకు గురి చేశారు. అలాంటి వారిని కాంగ్రెస్ పార్టీలో ఎలా చేర్చుకుంటారని మాజీ మంత్రి, ప్రస్తుత రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి ముందు పెబ్బేరు మండలం రంగాపురం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘర్షణకు దిగారు. గ్రామంలోని కొండారెడ్డి ఇంటి దగ్గర కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పటి నుండి కాంగ్రెస్ తో పాటే ఉన్న కార్యకర్తలు అక్కడికి వెళ్లి సమావేశంలో తమ ఆగ్రహాన్ని, ఆవేదనను వెళ్లగక్కారు. బీఆర్ఎస్‌లో ఉండి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారిపై గ్రామంలో విచారణ జరపాలని గతంలో అవినీతి అక్రమాలకు పాల్పడి స్కీములు, స్కాముల పేరుతో స్వాహా చేసి గ్రామ ప్రజలను నట్టేట ముంచిన వారు తిరిగి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరి తమ అక్రమాలను కొనసాగించేందుకు ప్రయత్నిస్తున్నారని వారు చిన్నారెడ్డి ముందు ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో ఉండి ఆ పార్టీకి చెడ్డ పేరు తెచ్చారే తప్పా పార్టీ కోసం ఏనాడు పని చేయలేదని ,గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం తాము కలిసి కట్టుగా పని చేసి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు లీడ్ ఇచ్చామని వారు వస్తే పార్టీ కి గ్రామ ప్రజలకు నష్టం జరుగుతుందని చిన్నారెడ్డికి సూచించడంతో ఆయన చేరికలను మధ్యలోనే వదిలేసి వెనుదిరిగినట్లు సమాచారం. సోషల్ మీడియాలో చిన్నారెడ్డి ముందు కాంగ్రెస్ కార్యకర్తలు ఘర్షణ పడుతున్న వీడియోలు, ఫోటోలు చక్కర్లు కొడుతున్నాయి.

# విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాల భవన్ విద్యార్థులకు ఆదివారం డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు . హోలీ పండుగను పురస్కరించుకొని డ్రాయింగ్ పోటీలతో పాటు విద్యార్థులకు, డాన్స్, పాటల పోటీలు, కథలు చెప్పటం వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పించే అవకాశాలను, సదుపాయాలను వినియోగించుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె విద్యార్థులకు సూచించారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సీనియర్ స్టాప్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ .. విద్యార్థులు తమ బాల్యాన్ని ఆడుతూ పాడుతూ గడపాలని, మానసికంగా సంతోషంతో ఎదగాలని తెలిపారు. అనంతరం పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ లావణ్య, డ్రాయింగ్ టీచర్ నిరిష, డాన్స్ టీచర్ ప్రసన్న పాల్గొన్నారు.

# ప్రశాంతంగా హోలీ పండుగ జరుపుకోవాలి

**- వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు**



**వనపర్తి న్యూ టౌన్ , మేజర్ న్యూస్ :** హోలీ పండుగను ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం రావు , వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న తెలిపారు. నేడు దేశవ్యాప్తంగా నిర్వహించుకుంటున్న హోలీ పండుగను వనపర్తి పట్టణంలో పాటు వనపర్తి సర్కిల్ పరిధిలోని గ్రామాలలో ,మండలాలలో రాజకీయ పార్టీల నాయకులు , యువకులు, విద్యార్థులు, మహిళలు, ప్రతి ఒక్కరు హోలీ సంబరాలను ఆనందోత్సవాల మధ్య ప్రశాంతంగా నిర్వహించి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. హోలీ సందర్భంగా యువకులు మద్యం సేవించి విచ్చలవిడిగా రోడ్ల పైన త్రిబుల్ రైడింగ్ ద్విచక్ర వాహనాలను నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతేకాక హోలీ పండుగ సమయానికి పూర్తి చేయాలని, ఆ తర్వాత స్నానాలకు వెళ్లాలనుకున్న చిన్న పిల్లలు చెరువులలో, కుంటలలో కి స్నానాలకు వెళ్లకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్త పాటించాలని వారు సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఉన్న వనపర్తి అభివృద్ధి కోసం శాంతి భద్రతల కోసం ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి కృషి చేయాలన్నారు. యువత తగు జాగ్రత్తతో ఈ పండుగను జరుపుకోవాలని సీఐ కోరారు.

## టెట్ ఫీజు ను తగ్గించాలి - బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదగిరి..



**వెల్దండ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె నిరుద్యోగుల నుంచి ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండానే పోటీ పరీక్షలు నిర్వహిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పి ఇప్పుడు దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనిధంగా టెట్ పేపర్ 1కి ఫీజు రూ.1000 .పేపర్ 2 కి రు.1000 అధిక ఫీజు వసూలు చేయడం ఇదే మొదటి సారి అని మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి అన్నారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ నుండి నోటిఫికేషన్ విడుదల కావడం జరిగింది.కావున టెట్ ప్రారంభంలో రూ. 200 ఫీజు మాత్రమే వసూలు చేసేవారు,ఆ తర్వాత గత మా ప్రభుత్వం రెండు పేపర్ లకి కలిపి రూ. 400 ఫీజు వసూలు చేసింది. కానీ ఇప్పుడు ఏకంగా అధిక మొత్తంలో ఫీజు పెంచి నిరుద్యోగుల పొట్ట మీద కొట్టడం సరికాదు కావున టెట్ ఫీజును వెంటనే తగ్గించి నిరుద్యోగులను ఆదుకోవాలని ఆయన కోరారు

## మన్నెంకొండ శ్రీ లక్ష్మీదేవి అమ్మవారికి చీర, సారె ఒడిబియ్యం



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్ :** జిల్లా పద్మశాలి సంఘం మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం సందర్భంగా అమ్మవారికి చీర, సారే, ఒడిబియ్యం అందించడం జరిగింది. ఉదయం పద్మావతి కాలనీ కమాన్ నుండి బైక్ ర్యాలీ, అశోక్ టాకీస్ నుండి వన్ టౌన్ వరకు శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్రలో సాంప్రదాయ దుస్తులతో మేళ ,తాళాలతో ,భజన కోలాటలతో నిర్వహించడం జరిగింది. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి చీర,సారే సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అప్పం అనంత రాములు, బిజ్జ శంకర్, సూర ప్రతాప్, దాసు వెంకటేష్, డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, కోడి సుకుమార్, భాస రామస్వామి, పల్లాటి తారకం,కడుదాసు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు పల్నాటి బాలరాజు, కోడి రాజశేఖర్, కొంగరి వెంకటేష్, నీలి కిషోర్, వాసి రాజు, మహిళా కమిటీ విజయలక్ష్మి, రేణుక, స్వరూప, సదాలక్ష్మి,ఉమాదేవి, రమాదేవి, మానస,పూజ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెల్లరక్తాకాణాలు దానం




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** కోయిలకొండ గ్రామానికి చెందిన రాజునాయక్ డెంగ్యూ జ్వరం కారణంగా ప్లేట్లెట్స్ తగ్గడంతో ప్రభుత్వ హాస్పటల్ లో అడ్మిట్ అవ్వగా అతనికి వెంటనే ఓ పాజిటివ్ ప్లేట్లెట్స్ కావాలని కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించడంతో స్పందించిన యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాలమధు ఫౌండేషన్ మెంబెర్ ఆంజనేయులు తో ఆదివారం రక్తదానం చేపించారు. ఇప్పటివరకు యువ శక్తి ఫౌండేషన్ ద్వారా 20 వేలకు మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశామని యు శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలియజేశారు. కార్యక్రమం లో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, హన్వాడ మండలం అధ్యక్షులు శివ ముదిరాజ్, కరుణాకర్,లాల్య నాయక్ పాల్గొన్నారు.

## టియంయం రాష్ట్ర కో-ఆర్డినేటర్ గా బ్యాగరి వెంకటస్వామి నియామకం



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర రాజధానిలో జరిగిన జాతీయ మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. సమావేశం అనంతరం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చెందిన దళితరత్న బ్యాగరి వెంకటస్వామిని తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర కో–అర్డినేటర్ గా నియమిస్తూ జాతీయ రాష్ట్ర నాయకులతో కలిసి రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నియామక పత్రాన్ని అందజేశారు. నియామక పత్రన్ని అందుకున్న బ్యాగరి వెంకటస్వామి మాట్లాడుతూ...నాపై నమ్మకంతో తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర కో–ఆర్డినేటర్గా నియమించిన రాష్ట్ర జాతీయ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు .రాష్ట్రంలోని మాలలందరిని ఏకతాటిపైకి తీసుకొచ్చి జాతి అభివృద్ధి కోసం, హక్కుల సాధన కోసం కృషి చేస్తానని, అలాగే అనగారిన వర్గాల హక్కుల సాధనకై ముందుండి పోరాడతానని తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, ఉపాధ్యక్షుడు మన్నే బాబురావు, రాష్ట్ర నాయకులు అశోధ భాస్కర్, ఉధండపురం సత్యనారాయణ, ర్యాకం శ్రీరాములు రాష్ట్ర వివిధ జిల్లాల మండలాల అధ్యక్ష కార్యదర్శులతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్ర పెంటను దత్తత తీసుకున్న నైస్ సంస్థ

**- ఐదేళ్లపాటు చెంచు కుటుంబాలకు ప్రతి నెల రు.3500 లతో సరుకుల పంపిణీ కార్యాచరణ**

**- చెంచు గిరిజనులకు నిత్యవసర సరుకులు పంపిణీ**



**లింగాల ,మేజర్ న్యూస్ :** నాగరిక జీవనానికి దూరంగా మండల పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో గల ఎర్ర పెంటలో అడవి తల్లి ఒడిలో జీవనం సాగిస్తున్న చెంచు గిరిజనుల అభివృద్ధికై అండగా నిలుస్తూ ఎర్ర పెంటలో మౌలిక సదుపాయాల కల్పనకై దత్తత తీసుకుంటున్నట్లు నీడీ ఇల్లిటరేట్ చిల్డ్రన్ ఎడ్యుకేషన్ (నైస్) వ్యవస్థాపక కార్యదర్శి పూర్ణచంద్రరావు అన్నారు. ఆదివారం ఎర్రపెంటలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న 100 చెంచు కుటుంబాలకు రు. 3,500 విలువగల నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.ఆరోగ్యాన్ని పెంపొందించుటకు మిల్లెట్స్ పౌడర్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లమల అటవీ ప్రాంతంలో జీవించే చెంచు గిరిజనులు అన్ని రంగాలలో రాణించే విధంగా తమ సంస్థ చేయూత అందిస్తున్నదని తెలిపారు. ముఖ్యంగా పౌష్టికాహారానికి దూరమై దుర్భర జీవనాన్ని సాగిస్తున్న చెంచు గిరిజనులకు నిత్యవసర సరుకులను అందజేసేందుకు మూడు కోట్ల రూపాయలతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. అందులో భాగంగానే ఎర్రపెంటలోని చెంచు గిరిజన కుటుంబాలకు ప్రతినెల రు. 3500 విలువ గలిగిన నిత్యవసర సరుకులను ఐదేళ్లపాటు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. వీటిలో 25 కిలోల బియ్యంతో పాటు 11 రకాల నిత్యవసర సరుకులు ఉంటాయని తెలిపారు. భవిష్యత్తులో ఈ గ్రామం మంచి అభివృద్ధి కోసం గత నెల నుంచి ఈ కార్యక్రమాన్ని నైస్ సంస్థ బాధ్యత తీసుకోగా అందులో ఆదిత్య సంస్థ కూడా సహకారం అందిస్తున్నదని తెలిపారు. దాతల సహకారంతో ఆర్డిటి సంస్థ సమన్వయంతో నల్లమల లోతట్టు అటవీ ప్రాంతంలో జీవించే చెంచులకు పౌష్టికాహారాన్ని అందజేస్తామన్నారు. పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని అన్నారు. చెంచులు వ్యసనాలకు బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మద్యపానానికి దూరం చేయడానికి తమ సంస్థ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. వెనకబాటుతనానికి చదువుకోకపోవడమే కారణమని అన్నారు. చదువుతోనే అభివృద్ధి సాధ్యమని చెంచులు తమ పిల్లలను చదివించి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత తోనే అంటురోగాలను నిర్మూలించవచ్చునని సూచించారు. అనంతరం 300 మందికి పౌష్టిక విలువలతో కూడిన భోజనాలు పంపిణీ చేశారు.సమావేశానికి ముందు ఎర్రపెంటలో చెంచులు శ్రమదానం చేత స్వచ్ఛందంగా శుభ్రం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నైస్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి పూర్ణచంద్రరావు, శ్రీధర్, ఆర్డిటీ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాచీన కళల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పీకే గౌడ్**





**లింగాల, మేజర్ న్యూస్ :** ప్రాచీన కళల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పీకే గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రమైన లింగాలలో జిల్లా అధ్యక్షులు పికె గౌడ్ సమక్షంలో మండల జానపద కళాకారుల సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా వాడల భీముడు, గౌరవ అధ్యక్షులుగా ఆవుల హనుమంతు, ఉపాధ్యక్షులుగా మర్రిపల్లి బాలస్వామి, రామావత్ గీత, దారారం బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి గా హొథిరం, సహాయ కార్యదర్శిగా రమేష్, శేషు కోశాధికారిగా ఆకుల స్వామి ప్రచార కార్యదర్శులుగా మర్రిపల్లి వెంకటేష్, శివలక్ష్మి, పరశురాములు సాకలి శీను, చిత్తూరు తిరుపతయ్య సలహాదారులుగా ప్యారం లక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగున పడుతున్న ప్రాచీన కళను బతికిస్తూ భవిష్యత్ తరాలకు తరగని సంపదగా అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పాలమూరు కొంటె జానపదాన్ని అనుకరిస్తూ మరుగున పడిన యాక్షగానం, పౌరాణిక నాటక రంగాన్ని ఇతరత్రా కళలను వెలికి తీసి జానపదాన్ని బతికించుకుందామని అన్నారు. తనపై విశ్వాసంతో కళలకు నిలయమైన లింగాల మండల సంఘం అధ్యక్షులుగా ఎన్నుకోవడం తనకు ఉత్తేజం ఇవ్వడంతోపాటు మరింత బాధ్యతను పెంచిందని జానపద కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు భీముడు అన్నారు. గ్రామీణ కళలను విస్తరింపజేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అందరి భాగస్వామ్యంతో కళాకారుల ప్రగతికి బాటలు వేస్తానని అన్నారు. కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కమిటీ దృష్టికి తిసుకువచ్చి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

# నన్ను ఆశీర్వదించండి

**- కార్యకర్తలు, ప్రజలే నా బాస్‌లు**

**- మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి**





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ మహబూబ్ నగర్ పార్లమెంటు పార్టీ అభ్యర్థిగా రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని చల్లా వంశీచంద్ రెడ్డి స్థానిక పట్టణ ప్రజలను కోరారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బిఎడ్ కళాశాల తో పాటు ఎంవిఎస్ కళాశాల మైదానంలో మార్నింగ్ వాక్ సందర్భంగా ఆయన టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ తో కలిసి వాకర్స్ ను కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. కాసేపు వాకర్స్ తో మాట్లాడారు, వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు, వాకర్స్ ఉదయం , సాయంత్రం వేళ చీకటి సందర్భంగా కాస్త ఇబ్బందికరమైన పరిస్థితి ఎదుర్కొంటున్న విషయాన్ని వారు వంశీ దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగింది, వెంటనే స్పందించి ఆయన మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ కి చెప్పగా వీలైనంత త్వరగా మైదానంలో లైట్లు ఏర్పాటు చేస్తానని తెలిపారు. యోగా చేస్తున్న కొందరిని పలకరించి , యోగా షెడ్ లేకుండా యోగా ఎలా చేస్తున్నారు అని ఆరా తీశారు, షెడ్ నిర్మాణం కోసం గత పాలకుల కు మొర పెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది అని పలువురు వాపోయారు. తప్పకుండా యోగా షెడ్ నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. తనకు ఎన్నికల్లో సహకరించాలని యోగా చేస్తున్న వారిని కోరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 100 రోజుల పాటు జరిగిన ప్రజాపాలన ప్రజారంజకంగా ఉంది అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు స్వేచ్ఛగా సంతోషంగా ఆనందంగా ఉన్నారని రానున్న రోజుల్లో ఇంకా మహబూబ్ నగర్ జిల్లా ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునేలా మీ అందరి సహకారం ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అభివృద్ధి అన్నది ఎక్కడా ఆగకుండా పార్లమెంటు నియోజకవర్గంలోని శాసన సభ్యుల సహకారంతో అన్ని వర్గాల కులాల మతాల అభ్యున్నతి కి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. గతంలో నేను ఎమ్మెల్యే గా పనిచేసినా నాపై ఎలాంటి అవినీతి ఆరోపణలు రాలేదని, నేను నా జీవితం లో మచ్చలేని రాజకీయ నాయకుడిగా ఎదుగుతున్నానని ఆయన స్పష్టం చేసారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి నన్ను గెలిపిస్తే, దళిత,గిరిజన,బడుగు బలహీన, మైనారిటీ వర్గాలకు సముచిత స్థానం, గౌరవం పెంపొందించే విధంగా, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు తగ్గట్టుగా సమగ్ర అభివృద్ధి అందిస్తా అని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఎంవిఎస్ కళాశాల గ్రౌండ్ నుండి బైక్ పై న్యూటన్ లోని సవేరా టీ పాయింట్ వరకు వచ్చి అక్కడ టీ తాగుతూ మహబూబ్ నగర్ సమస్యలపై, వివిధ అంశాలపై ప్రజలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్తూరు చంద్రకుమార్ ,సిరాజ్ కాద్రి, బి మధుసూదన్ రెడ్డి,గంజి ఆంజనేయులు, సీజే బెనహర్, అజ్మత్ అలీ,జే చంద్రశేఖర్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆయుర్వేదిక్ రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ పట్నం రవికుమార్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పల్లెదవఖానా ఆయుర్వేదిక్ వైద్యాధికారుల సంఘం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ పట్నం రవికుమార్ ఎన్నికయ్యారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగస్తులు బృందావన్ ఫంక్షన్ హాల్ లో శాలువా, బొకేతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నివాసి అయిన డాక్టర్ పట్నం రవికుమార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పేరు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ పూడూరులో విధులు నిర్వహిస్తున్నారు. అనంతరం డాక్టర్ రవికుమార్ ఆయుర్వేదిక్ పల్లె దవాకాణలలో వైద్యాధికారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని అందరికీ న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి వెంకటేష్, హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్ రెడ్డి, సిహెచ్ఓలు హుస్సేన్, రామకృష్ణ ఏ ఎస్ ఓ తిరుమలేష్ రెడ్డి, జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్స్ శ్యాంసుందర్ మక్షుద్ సీనియర్ అసిస్టెంట్ రవి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దొడ్డిపల్లి గ్రామస్థులు కలిసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని వినతి.



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట్ మండలం దొడ్డి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లోని తమ నివాసాల్లో కలిసి తమ గ్రామ సమస్యల గురించి వివరించారు రుద్రారం నుండి కారూరు వరకు బీటీ రోడ్డు పూర్తిగా పాడైందని తమరు మాపై దయవుంచి ఈ రోడ్లు బాగు చేయాలని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మరియు సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి వినతి పత్రాలు సమర్పించారు .ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించారని ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పి అనంతయ్య లక్ష్మయ్య నరసింహారెడ్డి వడ్డే రాములు తిరుపతి రెడ్డి ఎండి ఖలీల్ ఎండి ఖాజా మైనుద్దీన్ మరియు గ్రామస్తులు వారిని కలవడం జరిగింది.

## వడ్డెరల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కు వినతి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** వడ్డెరల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి వడ్డెర సంఘం సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఆదివారం జిల్లా వడ్డెర సంఘం సభ్యులు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం సభ్యులు మాట్లాడుతూ వడ్డెర ఫెడరేషన్ ను వడ్డెర కార్పొరేషన్ గా మార్చి పాలకమండలిని నియమించాలని వారు కోరారు. గత ప్రభుత్వం వడ్డెరలకు 8 గుంటల స్థలాన్ని కేటాయించారని,ఆ స్థలంలో వడ్డెర భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని , వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని వారు ఎమ్మెల్యేను కోరారు. వనపర్తి జిల్లాలో వడ్డెరలు వారి ముఖ్య జీవనాధారం రాయి కొట్టుకోవడం అని, కొందరు అధికారులు రాయిని కొట్టుకోనివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ విషయంలో వడ్డెరలు గుట్టలలో రాయి కొట్టుకునే విధంగా అవకాశం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ మీ సమస్యలను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, వడ్డెర భవన విషయంలో ఎలక్షన్ కోడ్ తర్వాత నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జాతీయ కార్యదర్శి జరుపటి ఈశ్వర్, రాష్ట్ర నాయకులు పీట్ల కతాల్. జిల్లా గౌరవ అధ్యక్షులు పసుపుల గోపాల్, వనపర్తి జిల్లా అధ్యక్షులు దాసర్ల భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓర్సు వెంకటయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే రమేష్ , జిల్లా నాయకులు వెంకటేష్ , వల్లేపు ఆంజనేయులు, రాంబాబు, బలరాం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మధ్యలోనే నిలిచిన అండర్ పాస్ రైల్వే పనులు





**గద్వాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణం మేళ్లచెరువు రోడ్డు కర్నూల్ రైల్వే ట్రాక్, రైచూర్ రైల్వే ట్రాక్ అండర్ పాస్ రోడ్ మధ్యలోనే నిలిచిపోయింది. కర్నూల్ రైల్వే ట్రాక్ అండర్ పాస్ రోడ్డు పనులు దాదాపు రెండు సంవత్సరాలు అవుతుంది. ఇంకా పూర్తి కాలేదు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే ఆలస్యం అవుతుందని కాలనీ ప్రజలు వాపోతున్నారు . రాయచూర్ రైల్వే ట్రాక్ అండర్పాస్ రోడ్డు పనులు దాదాపు 5 నెలలు అవుతుంది ,పిల్లిగుండ్ల, మేళ్లచెరువు ప్రజలకు రాకపోకలకు చాలా ఇబ్బందులు ఏర్పడ్డాయి. రాయచూరు రైల్వే ట్రాక్ బ్రిడ్జ్ కింద టూ వీలర్స్ మీద పోయేవారికి చాలా కష్టపడి పోవాల్సి వస్తుంది, బ్రిడ్జి కింద వెళ్లాలంటే కొంతమందికి ప్రమాదం కూడా జరిగింది. ఇక్కడ ప్రజలు రాకపోకలకు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. పిల్లిగుండ్ల కాలనీకి ఒక్క ఆటో కూడా రావడం, పోవడానికి అనుకూలం లేదు. వెంటనే గద్వాల నుండి రాయచూర్ వెళ్లే రైల్వే అండర్పాస్ రోడ్డు మరియు గద్వాల నుండి కర్నూల్ రైల్వే అండర్ పాస్ రోడ్ పూర్తి చేయగలరని మేళ్లచెరువు గ్రామ ప్రజలు మరియు పిల్లిగుండ్ల కాలనీ ప్రజలు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు.

## స్వర్గస్తులైనా కుంభం పుల్లారెడ్డి

- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి
- డిసిసిబి మాజీ చైర్మన్ శివకుమార్ రెడ్డి కన్న తండ్రి
- ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి తాతయ్యా
- గతం లో ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వానికి సలహాదరులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి (ఎక్స్ ఎమ్మెల్యే ప్యానల్ స్పీకర్ నకు) వియ్యంకుడుగా,నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి నకు తాతయ్య, సొంత మేన మామ అయినటువంటి కుంభం శివకుమార్ రెడ్డి డిసిసిబి మాజీ చైర్మన్, చిట్టెం లక్ష్మి ఐఏఎస్ తండ్రి కుంభంపుల్లారెడ్డి రిటైర్డ్ ఐఏఎస్ అధికారులుగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు కి సలహాదారులుగా పనిచేశారు. ఐఏఎస్ అధికారి గా మంచి గుర్తింపు తెచ్చుకున్నరు. వయసు పైబడటం తో నిన్న ఉదయం తెల్లవరుఝామున పరమపదించినారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళలర్పిస్తు, కొంతమంది నాయకులు ప్రజా ప్రతినిధులు చివరి అంతిమయాత్ర లో పాల్గొని, సంతాపం వ్యక్తం చేశారు. నిన్న మధ్యాహ్నం జూబ్లీహిల్స్ ,మహాప్రస్థానంలో అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి జూపల్లి కృష్ణారావు , మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, వంశీచందర్ రెడ్డి , మన్య జీవన్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి అడిషనల్ ఎస్పీ, డి.ఎస్.పి లింగయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , గొంగడి సునీత , డీకే అరుణ చిట్టెం సుచరిత మరియు ఇతరత్రా ఐఏఎస్ అధికారులు, నారాయణపేట నియోజకవర్గ అన్ని గ్రామాల నుండి ప్రజలు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్త లు పెద్ద ఎత్తున చేరుకుని దహన సంస్కారాలు ముగుంచేశారు.

# కల్తీ ఫుడ్ కంట్రోల్ ఏది?

- కల్తీ ఆహారం విషం తో సమానం, ఆరోగ్యానికి ముప్పు
- పుట్టగొడుగుల్లా రెస్టారెంట్లు
- డాక్టర్లకు కూడా ఈ ఆహార కల్తీ బాగా కలిసొస్తుంది.
- కల్తీ పాలను సిటీ వ్యాప్తంగా సప్లై చేస్తున్నారు.
- పానీ పూరి చేసే ఇళ్లల్లో పందులు కూడా నివసించవు
- ఆరోగ్య తనిఖీ అధికారులు సంఖ్య పెరగాలి
- నామ మాత్రపు సొమ్ము నైనా కల్తీ నియంత్రణ, నిరోధానికి ఖర్చు పెట్టడం లేదన్న ఆరోపణలు
- నారాయణపేట జిల్లాలో కల్తీ దందా
- కుళ్ళిన మాంసాలతో కల్తీ ఆహారాల తయారీ
- స్ట్రీట్ ఫుడ్లలో నాణ్యత లోపు
- పండ్ల గోడౌన్ లో తనిఖీలు శున్యం
- తూతూ మంత్రంగా అధికారుల పర్యవేక్షణ

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** నారాయణ పేట్ జిల్లాలోని ప్రధాన నగరాల్లో పట్టణాల్లో రెస్టారెంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. పలురకాల మాంసాహార ఐటమ్స్ ఆఫర్లు ఇస్తూ ఆహాద ప్రియులను నట్టేట ముంచుకున్నాయి. మద్దూరు, మక్తల్, మరికల్, మిగిలిన పట్టణాల్లో కల్తీ ఆహారం రాజ్యమేలు తోంది. దీంతో ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోంది. ఉమ్మడి జిల్లాలో ఎన్నో రెస్టారెంట్లు, డాబా లు ఉండగా వీటిలో అనుమతులు ,విక్రయ,అలాగే ఆధిక రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, భోజన హొటలు ఉన్నప్పటికీ వాటిలో సగానికి కూడా అనుమతులు లేకపోవడం గమనార్హం. ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతోందీని పలు ప్రజాసంఘాలవారు మండిపడుతు న్నారు.డాక్టర్లకు కూడా ఈ ఆహార కల్తీ బాగా కలిసొస్తుంది అనే చెప్పాలి. టీ, కాఫీ, పాలు, పిండి, నూనెలు, మాంసం, కంది పప్పు, మిరియాలు, జీలకర్ర, బియ్యం ఇలా నిత్యం వినియోగించుకునే అన్ని పదార్థాలు కాదేది కల్తీకి అనర్హం అన్నట్టుంది పరిస్థితి. కాసుల కక్కుర్తితో కొందరు వ్యాపారులు సరుకులు కల్తీ చేస్తుండడం, వినియోగదారుల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతీస్తోంది. నకిలీ వస్తువులను నియంత్రించాల్సిన విభాగాలు బలోపేతం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతూ ఆహార పదార్థాలపై పన్నుల రూపంలో వసూలు చేస్తున్న మొత్తంలో నామ మాత్రపు సొమ్ము నైనా కల్తీ నియంత్రణ, నిరోధానికి ఖర్చు పెట్టడం లేదన్న ఆరోపణలున్నాయి.

**ఆహార విక్రయాలకు అనుమతి లేవి..** ప్రస్తుత మార్కెట్లో పండ్లు, కూరగాయాలు, ఆహార పదార్థాల బిజెనెస్ ఊపందుకుంటుంది. ఇదే అదునుగా భావిస్తున్న కొందరు అనుభవం లేని చెఫ్ లను పెట్టుకొని పలు రెస్టారెంట్లు, హొటల్ వారు ప్రజా విక్రయిస్తూ ప్రజారోగ్యాన్ని పక్కన పె చేసుకుంటున్నారు. పట్టణాల్లో పలు కర్రీ పాయింట్లు, రెస్టారెంట్లు, భోజన హొటల్లు, టిఫిన్ నిబంధనలకు విరుద్ధంగా కెమికల్స్ తో వ్యాపారం నడుస్తుంది. చర్యలు తీసుకోక పోవడంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు అధికారులు.

**ఆహార భద్రత అధికారుల పర్యవేక్షణ :** జిల్లాలో కల్తీ రాజ్యమేలుతోంది. నిల్వ ఉంచిన వాటిని విక్రయిస్తూ ప్రజారోగ్యంపై దెబ్బతీస్తున్న ఆహార భద్రతా అధికారులు తనిఖీ లు సున్యం, పండ్లు, కూరగాయలు కల్తీ కి పడుతున్న గోడౌన్ లేను గుర్తించి చర్యలు తీసుకోవాలి. ఆరోగ్య తనిఖీ అధికారులు సంఖ్య పెరగాలి, వారి అధికారాలు పెరగాలి, కఠిన శిక్ష పడాలి. అలాగే ప్రభుత్వం సేంద్రియ ఆహారాన్ని చౌకగా ఉండేట్లు చూడాలి మంచి ఆహార అలవాట్లు, ఆరోగ్య అలవాట్లు వాటి వల్ల లాభాలు చెప్పి ప్రోత్సహించాలి.ఫుడ్ ఇన్స్పెక్టర్లు ప్రతి రోజు తనిఖీ చేయాలి, తయారీ కేంద్రాలను పరిశీలించాలి, ఎక్కువ మోతాదులో రంగుల వాడకాన్ని , కల్తీ పాల వాడకాన్ని నియంత్రించి తగిన చర్యలు తీసుకోవాలి. టోల్ ఫ్రీ 1800 112 100 లేదా 9868686868కి కాల్ చేయండి శీఘ్ర చర్య కోసం ఎల్లప్పుడూ FSSAI నంబర్‌ను కోట్ చేయండి. FSSAI APPని డౌన్‌లోడ్ చేయండి లేదా https://foodlicensingsai.gov.in/cmsweకు లాగిన్ చేయండి. ఇక నైనా అధికారులు మొద్దు నిద్ర వదిలి కల్తీ నిర్మూలన దిశ ఆలోచించాలి. అని ప్రజలు కోరుతున్నారు.

## బి నెగెటివ్ రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్ మెంబర్ యాదయ్య



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పాలమూరు జిల్లా కేంద్రానికి చెందిన శ్రీలత డెలివరీ కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వగా ఆమెకు బి నెగటివ్ బ్లడ్ డాక్టర్స్ నిర్ధారించడంతో ఉమ్మడి పాలమూరు జిల్లా బ్లడ్ బ్యాంకులలో ఎక్కడ దొరకక పోవడంతో కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించారు. స్పందించిన యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు ఫౌండేషన్ మెంబెర్ యాదయ్య తో బి నెగెటివ్ రక్తదానం చేయించారు. ఇప్పటివరకు యువ శక్తి ఫౌండేషన్ ద్వారా 20 వేల మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశామని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. ఈ కార్యక్రమం లో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, శ్రీకృష్ణ, శివ, యాదయ్య, శిరీష, చంద్రకాంత్ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం

**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మట్టల ఆదివారం నాడు ప్రభు పేరట వచ్చువారు. స్తుతింపబడునని దేవుని వాగ్దానం ఇచ్చాను. వడ్డేపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో క్రైస్తవులు ఆదివారం మట్టల ఆదివారాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని వివిధ చర్చిల్లో మత పెద్దలు, వాక్యోపదేశకులు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఏసుక్రీస్తు పునరుద్దానం గురించి దైవ సందేశాలు ఇచ్చారు.చిన్నారులు నూతన వస్త్రాలను ధరించి గ్రామాల్లోని పురవీధుల్లో ఈత మట్టలను పూలతో అందంగా అలంకరించి ఊరేగింపుగా తిరుగుతూ దేవుని పాటలు పాడుతూ స్తుతించారు.ఏసుక్రీస్తు పరిశుద్ధ యేరుషలేం దేవాలయంలోనికి అడుగుపెట్టిన రోజును మట్టల ఆదివారంగా క్రైస్తవులు జరుపుకుంటారని క్రైస్తవ మత పెద్దలు తెలిపారు.

## నిన్న రాజకర్ సినిమా చూసిన బీజేపీ నాయకులు



నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ : బీజేపీ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ మహిళలు , యువ మోర్చా కోసం రజాకార్ ఉచిత సినిమా ప్రదర్శన ఏర్పాటు చేయగా ఆదివారం నారాయణ పేట మనోహర్ థియేటర్ లో మధ్యాహ్నం 2:00 గంటలకు బీజేపీ మహిళలు నాయకులు ,నాయకులు , పేట కౌన్సిలర్లు పెద్ద సంఖ్యలో వీక్షించారని , ప్రతి మహిళ కుటుంబం చూడదగ్గ సినిమా అని బీజేపీ లీగల్ సెల్ నాయకులు నందు నామాజి గారు తెల్పినారు.

## హెూలీ పండుగలో పోలీస్ నిబంధనలు పాటించాలి

### ఎస్సై సంతోష్ శాంతినగర్

**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రజలు యువకులు హెూలీ పండుగను పోలీసుల సూచనలు పాటిస్తు జరుపుకోవాలని నేడు జరుపుకునే హెూలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించరాదని, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల పరిధిలోని ప్రధాన చౌరస్తాలలో నిరంతరం పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.యువకులు హెూలీ ఆడేటప్పుడు కెమికల్స్ కు రసాయన కలర్స్ ను వాడరాదని, యువకులు అత్యుత్సాహం ప్రదర్శించరాదని, ద్విచక్ర వాహనాలపై రష్ డ్రైవింగ్ చేయరాదని,చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకొని వారి తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హెూలి రోజు పోలీస్ సిబ్బంది తో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని, మద్యపానం సేవించి వివాహనాలు నడప రాదుఅని ఎస్సై సంతోష్ అన్నారు.



## సమాజాన్ని సన్మార్గంలో పెట్టే కవిత్వం రావాలి

### - జెడ్పి చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి



సామాన్యుల్ని చైతన్యపరిచేలా, ప్రభుతకు సూచనలిచ్చేలా, సమాజాన్ని సన్మార్గంలో నడిపించేలా ఉత్తమ కవిత్వం మన కవుల నుంచి మరింతగా రావాల్సి ఉందని జెడ్పి చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణ సాహితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కవితా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయంలో నిర్వహించిన కవి సమ్మేళనం కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాలమూరు జిల్లా మొదటి నుంచి కవులకు, పండితులకు, రచయితలకు, కళాకారులకు ప్రసిద్ధమైనదని ఆమె అన్నారు. కష్టజీవుల, సామాన్యుల నిజమైన గొంతుక అసలైన కవిత్వం అని తెలంగాణ సాహితీ సలహాదారు సుభాషిని అభిప్రాయపడ్డారు. ప్రపంచ కవుల రచనలు, సాహిత్యాన్ని అధ్యయనం చేసినప్పుడే ఉత్తమ కవిత్వం వస్తుందన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డిని, అతిథులను సంస్థ నిర్వాహకులు శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం తెలంగాణ సాహితి సలహాదారు పరిమళ ఆధ్వర్యంలో జరిగిన కవి సమ్మేళనంలో జిల్లాకు చెందిన పలువురు కవులు తమ కవితల్ని వినిపించారు. రాజ్యాధికారాన్ని పొగిడే కవిత్వం కాకుండా పేదలు, కష్టజీవులు, రైతులు సాధక బాధలను వివరించేలా ప్రజల తరపున కవిత్వం పనిచేయాలని పలువురు కవితల ద్వారా అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ సాహితి జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పోలు యాదయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్ధన, జిల్లా అధ్యక్షులు ఎండి. ఖాజా మైనద్దీన్, సంఘ గౌరవాధ్యక్షులు సురభి జగపతిరావు, కార్యదర్శి కాళిదాసు, ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.



## ఈనెల 26న బిజెపి అసెంబ్లీ విస్తృతస్థాయి సమావేశం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** బీజేపీ వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ఈనెల 26వ తేదీన జిల్లా కేంద్రంలోని లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించడం జరుగుతుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్, పార్లమెంటు సభ్యులు పి. రాములు, బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోక్ నాథ్ రెడ్డి హజరుకానున్నారని ఆయన తెలిపారు. మే 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ విజయం కోసం నియోజకవర్గంలోని కార్యకర్తలు నాయకులు అందరూ గడపగడపకు వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలుస్తూ పార్లమెంటు ఎన్నికలలో బిజెపి లక్ష్యంగా పెట్టుకున్న 400 ఎంపీ స్థానాలలో నాగర్ కర్నూల్ కూడా ఉండాలని, మూడవసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీని గెలిపించాలని, రాబోవు 50 రోజులలో పార్టీ కార్యక్రమాల రూపకల్పన లక్ష్య సాధనకై ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి నియోజకవర్గంలోని 296 బూత్ లలో ప్రతి బూత్ నుండి 10 మంది కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

## హెూలీ పండుగలో పోలీస్ నిబంధనలు పాటించాలి

### - ఎస్సై విజయ్ భాస్కర్



**జోగులాంబ గద్వాల :** జిల్లా ఐజ మున్సిపాలిటీ మండలంలోని ప్రజలు యువకులు హెూలీ పండుగను పోలీసుల సూచనలు పాటిస్తు జరుపు కోవాలని నేడు జరుపుకునే హెూలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించరాదని, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల పరిధిలోని ప్రధాన చౌరస్తాలలో నిరంతరం పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.యువకులు హెూలీ ఆడేటప్పుడు కెమికల్స్ కు రసాయన కలర్స్ ను వాడరాదని, యువకులు అత్యుత్సాహం ప్రదర్శించరాదని, ద్విచక్ర వాహనాలపై రష్ డ్రైవింగ్ చేయరాదని,చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకొని వారి తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హెూలి రోజు పోలీస్ సిబ్బంది తో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని, మద్యపానం సేవించి వివాహనాలు నడప రాదుఅని అన్నారు.

## డబ్బులు చెల్లించాలని రైతు ఆందోళన




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు ముందు శనివారం వేరుశనగ ధాన్యం డబ్బులు చెల్లించాలని కోరుతూ వంగూరు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన రైతు అంజయ్య ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతు అంజయ్య మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన శ్రీ వెంకటేశ్వర కమిషన్ ఏజెంట్ వీ రెడ్డి హనుమంత్ రెడ్డి తండ్రి వీ రెడ్డి నారాయణరెడ్డి 105 బస్తాల వేరుశనగను విక్రయించడం జరిగిందని తెలిపారు, రైతుకు సదరు కమిషన్ ఏజెంట్ 14 బస్తాలు మాయం చేసి 91 బస్తాలకే రసీదు ఇవ్వడం జరిగిందని, ఇదేమిటని ప్రశ్నించగా మరో 105 బస్తాలకు మరో రసీదు ఇవ్వడం జరిగిందని రైతు అంజయ్య వివరించారు, అనుమానంతో వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని రైతు అంజయ్య పేర్కొన్నారు, 116 బస్తాలకు గాను 6612 ధర చెల్లించాలని మార్కెట్ కార్యదర్శి కమిషన్ ఏజెంట్ కు చెప్పడం జరిగిందని తెలిపారు, ఈ విషయంపై జిల్లా మార్కెట్ అధికారి నీ మార్కెట్ యార్డ్ కు రావడం జరిగిందని రైతుకు న్యాయం చేయాలని కమిషన్ ఏజెంట్ పై చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగిందన్నారు, గత సోమవారమే డబ్బులు చెల్లించాలని కమిషన్ ఏజెంట్ కు ఆదేశించినప్పటికీ ఇప్పటివరకు కూడా ఇవ్వలేదని వాపోయారు, గత వారం రోజుల నుండి ఆఫీసు చుట్టూ తిప్పుతూ ఇప్పుడు ఇస్తా అప్పుడు ఇస్తా అంటూ కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, మార్కెట్ సెక్రెటరీ పొంతన లేని సమాధానం ఇస్తూ, కార్యాలయానికి సెలవులు పెట్టుకుంటూ దాటవేస్తున్నారని రైతు అంజయ్య మీడియా ముందు దుఃఖించారు, సదరు కమిషన్ ఏజెంటు ను మొత్తం డబ్బులు ఇవ్వాలని అడగగా నేను ఇయ్యను నీకు ఇష్టం వచ్చిన వాళ్లకు చెప్పుకో అని దురుసుగా మాట్లాడారని రైతు అంజయ్య పేర్కొన్నారు, మార్కెట్ యార్డులో కమిషన్ ఏజెంట్లు, మార్కెట్ అధికారులు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని రైతు అంజయ్య వాపోయారు, రైతులను మోసం చేస్తున్న అధికారులను, కమిషన్ ఏజెంట్ల పై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని రైతు అంజయ్య వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైతు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# అవినీతి, అక్రమాలను పార్రదోలడానికి యువత రాజకీయాలకు ఆకర్షితులు కావాలి

## చెడు వ్యసనాలను దూరం చేసేందుకు,ఆరోగ్యవంతులుగా ఉండేందుకు క్రీడలు అవసరం

## ఈటీ. నర్సింహా, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు






హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): అవినీతి, అక్రమాలను పార్రదోలడానికి యువత రాజకీయాలకు ఆకర్షితులు కావాలని, చెడు వ్యసనాలను దూరం చేసేందుకు,ఆరోగ్యవంతులుగా ఉండేందుకు క్రీడలు అవసరమని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటీ. నర్సింహా పిలువునిచ్చారు. ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి ని వురస్కరించుకుని ఏర్పాటు చేసిన క్రీడోత్సవాల ముగింపు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ లో జరిగింది. ఈ ప్రధానోత్సవ కార్యక్రమానికి ఈటీ. నర్సింహా ముఖ్య అతిథిగా హాజరై, చెస్, క్యారంబోర్డ్, ఖో ఖో, క్రికెట్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు,సర్టిఫికెట్లు, బహూకరించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటీ. నర్సింహా మాట్లాడుతూ... క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం వూర్తిగా అవసరమని, గ్రామీణ స్థాయి నుండే క్రీడలను ప్రోత్సహించి అధిక నిధులు కేటాయించాలన్నారు. ప్రస్తుత సమాజంలో యువత, విద్యార్థులు కేవలం వుస్తకాలకు మాత్రమే పరిమితమైన సమయంలో, యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఏ ఐ వై ఎఫ్ క్రీడలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమని వారు అన్నారు. క్రీడలు ప్రతి మనిషి జీవనంలో ఒక వ్యాయామంగా మారాలని, మానసిక వునరుత్తేజానికి, ఆరోగ్యకరమైన జీవనానికి ఆవశ్యమని వారు ఉద్ఘాటించారు. పౌష్టికాహార లోపంతో యువత శారీరకంగా ఎదుగుదల కొరవడిందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. నిత్యం యువత క్రీడల్లో పాల్గొనటం ద్వారా చెడు వ్యసనాలకు దూరం కావొచ్చని, నేడు రాష్ట్రంలో మాధకద్రవ్యాలకు బానిసై అనేక మంది విద్యార్థులు, యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వ్యాసనాల మత్తులో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వారు అన్నారు. అదేవిధంగా ప్రస్తుత రాజకీయాలు అవినీతి, అక్రమాలతో తారవిల్లుతోందని, కేవలం బడా కార్పొరేట్ వ్యాపార బడా బాబులు మాత్రమే ప్రజాప్రతినిధులుగా ఎన్నికవుతున్నారని దీని వలన సమాజ మార్పు సాధ్యం కాదని, కేవలం వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలకు మాత్రమే స్థానం ఉంటుందని, ఇది సమాజ నిర్మాణానికి విఘాతం కల్గిస్తుందని వారు విమర్శించారు. అందుకే నేటి నవతరం రాజకీయాలకు ఆకర్షితులు కావాలని, రాజకీయాలంటే నిస్వార్థ సేవే లక్ష్యంగా ముందుకు సాగాలని వారు పిలువునిచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయా దేవి★ మాట్లాడుతూ యువతను మతోన్మాద రాజకీయాల వైపు మళ్లిస్తున్న పార్టీలకు గుణపాఠం చెప్పాలని, దేశ ఐక్యత అంటే అన్ని మతాలు, కులాల సమూహమేనని చాటి చెప్పే విధంగా యువత సన్నద్ధం కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు,కార్యదర్శి ఆర్. బాలకృాఎష్ణ, నెర్లకంటి శ్రీకాంత్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, నేతలు మాజీద్, అనిల్, మహేష్,భాస్కర్, శరత్, సజ్జద్ లతో పాటు 70మంది పాల్గొన్నారు.

# తెలంగాణలో లోక్ సభ ఎన్నికలకు సిద్ధమవుతున్న ఏకం సనాతం భారత్ దళ్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఏకం సనాతన్ భారత్ దళ్ ద్వారా స్వాగతం పలుకుతున్నామని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ షాజీ, ప్రధాన కార్యదర్శి ఎన్ కె చతుర్వేది జి పేర్కొన్నారు. ఆదివారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు... సనాతన హిందూ స్నేహపూర్వక అభ్యర్థులకు తెలంగాణలో పోటీ చేసే అవకాశం తమ తరవున కల్పిస్తున్నామన్నారు. రాబోయే లోక్సభ ఎన్నికల్లో సనాతన, మతం ,సంస్కృాఎతి మరియు నాగరికత సాధికారత కోసం సనాతన విప్లవంలో భాగమవ్వాలని కోరారు. ఈ లోక్సభ ఎన్నికల్లో తమ పార్టీ తరవున పోటీ చేసి గెలిచి బలపడేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సనాతన హిందూ స్నేహపూర్వక అభ్యర్థుల రాకతో అభివృాఎద్ధి, సామాజిక, మతపరమైన న్యాయం రాష్ట్రంలో మెరుగుపడుతుందని అన్నారు. ఎంపీలుగా మారి దేశానికి మరియు ప్రపంచానికి వారి సంస్కృాఎతి, ఆలోచనలను అందించడానికి గొప్ప అవకాశం అన్నారు.



హిందూ సమాజం యొక్క ఐక్యతను తమ పార్టీ ద్వారా చాటి చెబుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఈ బాలకృాఎష్ణ బట్, శాంత కు మారి, భగత్ సింగ్ , మీడియా కోఆర్డినేటర్ వినయ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడి లేకుండా నేర్చుకోవడాన్ని ఆస్వాదించాలి

## శిక్షణార్థులకు యూపీఎస్సీ మాజీ ఛైర్మన్ ప్రొఫెసర్ డీపీ అగర్వాల్ సూచన,

## కృష్ణప్రదీప్ ట్వంటీఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీలో ప్రసంగం,

హైదరాబాద్, మేజర్ న్యూస్ : యూపీఎస్సీ పరీక్షలకు సిద్దమవుతూ, శిక్షణ పొందుతున్న విద్యార్థులంతా నిజాయితీ, చిత్తశుద్ధి, సమైక్య భావాలను పెంపొందించుకోవాలని.. అలాగే ఏమాత్రం ఒత్తిడి లేకుండా నేర్చుకోవడాన్ని ఆస్వాదించాలని యూపీఎస్సీ మాజీ ఛైర్మన్ ప్రొఫెసర్ డీపీ అగర్వాల్ సూచించారు. కృాఎష్ణప్రదీప్ ట్వంటీఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీకి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి,విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. శిక్షణలో చెప్పే అంశాలను మనసుకు ఎక్కించుకుని,ఆస్వాదిస్తూ నేర్చుకోవాలి తప్ప మూసపద్ధతిలో కష్టపడటం వల్ల అంత మంచి ఫలితాలు రావని ప్రొఫెసర్ అగర్వాల్ అన్నారు. ముందుగా, విద్యార్థులు నేరుగా కళాశాలల నుంచే వచ్చారా, లేదా ఇంతకుముందు ఏదైనా పోటీ పరీక్షకు హాజరయ్యారా అని ప్రశ్నించారు. యూనివర్సిటీ పరీక్షలకు, పోటీ పరీక్షలకు కొంత తేడా ఉంటుందని ఆయన చెప్పారు. సాధారణంగా యూనివర్సిటీ పరీక్షలలో అయితే, కేవలం ఆ సబ్జెక్టులో పరిజ్ఞానాన్ని మాత్రమే చూస్తారని, అదే పోటీ పరీక్షలలో అయితే మన వ్యక్తిత్వం మొత్తాన్ని అంచనా వేస్తారని అన్నారు. ఆ విధంగా పోటీ పరీక్షలకు సిద్ధపడేవారు అది ఏ పరీక్ష అయినా, తమ వ్యక్తిత్వాన్ని రూపొందించుకోవాలని సూచించారు. దాదావు రెండు గంటల పాటు ఆయన విద్యార్థులతో ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రొఫెసర్ అగర్వాల్ గతంలో యూపీఎస్సీలో అనేక సంస్కరణలకు ఆద్యుడని, ఆయన చెప్పిన విషయాలను సువర్ణాక్షరాలుగా భావించి విద్యార్థులు ఆయన నుంచి స్ఫూర్తి పొందాలని అకాడమీ డైరెక్టర్లు కృాఎష్ణ ప్రదీప్, డాక్టర్ భవానీశంకర్ సూచించారు. సుమారు 200 మంది కి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . ప్రశ్నోత్తరాల అనంతరం అకాడమీ నిర్వాహకులు ప్రొఫెసర్ డీపీ అగర్వాల్ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ అగర్వాల్ మాట్లాడుతూ,ఇలాంటి విద్యార్థులను చూసినప్పుడల్లా తనకు మళ్లీ తన యవ్వనదశ, విద్యార్థిగా ఉన్నప్పటి రోజులు గుర్తుకొస్తాయని, ఇప్పటి పిల్లలకు అప్పటికంటే అనేక అవకాశాలు ఉన్నందున వాటిని సద్వినియోగం చేసుకుంటూ జీవితంలో మరింత ఉన్నతస్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. యూపీఎస్సీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి అఖిలభారత సర్వీసులకు వెళ్లాలని ఆకాంక్ష ఉన్న విద్యార్థులకు ఇంత మంచి శిక్షణ అవకాశాలు కల్పిస్తున్నందుకు కృాఎష్ణప్రదీప్ ట్వంటీఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్లు కృాఎష్ణప్రదీప్, డాక్టర్ భవానీశంకర్లను ప్రొఫెసర్ అగర్వాల్ అభినందించారు. యూపీఎస్సీ ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ అనే మూడు దశలను దాటాలంటే ఏం చేయాలి, ఏం చేయకూడదు అనే విషయాలను కూలంకషంగా చెప్పడం చాలా ముఖ్యమని, ఆ విషయంలో ఈ అకాడమీ విజయవంతంగా ముందుకెళ్తోందని అన్నారు.

# ఉత్సాహంగా పిల్లల పరుగు పందెం




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: రెయిన్బో విస్టాస్ రాక్ గార్డెన్ లో ఈ 5,3 కిలోమీటర్ల చిన్న పిల్లల కోసం 2 కిలోమీటర్ల పరుగు కార్యక్రమం గేటెడ్ కమ్యూనిటీ ఐక్యతల కోసం సైబర్ సిటీ బిల్డర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రెయిన్బో విస్టా మెరినా స్కై కమ్యూనిటీల కోసం సంయుక్తంగా నిర్వహించిన ఈ పరుగు ను అధ్యక్షుడు బండి మధుసూదనరెడ్డి సైబర్ సిటి వంశీ క్రిష్ణారెడ్డి జండా ఊపి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో దాదావు 2000 మంది పైన వురుషుల మహిళలు పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# శ్రీధాత్రి పురస్కారాలు ప్రదానం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్టు 6వ వార్షికోత్సవం డా.కేవీ రమణాచారి క్యాంపుకార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ట్రస్టు అధ్యక్షురాలు ,రచయిత్రి పాలపర్తి సంధ్యారాణి నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధాత్రి పురస్కారాలను వివిధ రంగాల్లో ప్రతిభ చూపుతున్న మహిళలకు ప్రదానం చేసారు. కార్టూనిస్టు పి.పద్మ, కే.దివ్యతేజస్విసృజనాత్మక రంగం, క్వీన్ విక్టోరియా క్రీడలు స్విమ్మింగ్, హేమలత బాల్కనీ మేకోవర్, జీ.మల్లీశ్వరి వీడియో జర్నలిస్టు-లను సత్కరించారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ సత్కారాలు జరిగాయి. సాంస్కృతిక పాత్రికేయులను ఈ కార్యక్రమంలో సత్కరించారు. ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీ రమణాచారి ముఖ్యఅతిథిగా పాల్గొని పురస్కార గ్రహీతలను అభినందించారు. బుర్రమోహనక్రిష్ణ(వ్యాఖ్యానం), జే.సుధీం (ఫోటోగ్రాఫర్)లను సత్కరించారు.

# వైభవంగా ఆమోదగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి మహా కుంభాభిషేక శ్రీ పుష్పయాగం



హైదరాబాద్, మార్చి 24, 2024: అపోలో ఆసుపత్రిలో కొలువై వున్న ఆనందవల్లి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నందు జరుగుచున్న తృాఎతీయ వుష్కరోత్సవం, 36వ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా చివరి రోజు శ్రీనివాసునికిమహా కుంభప్రోక్షణ, పూర్ణాహుతి శ్రీ పుష్పయాగం జరిగినది. పద్మభూషణ్ మరియు భాగవత అపర అవతారం సమతామూర్తి స్ఫూర్తి ప్రధాత శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ శ్రీనివాసునికి మహా కుంభప్రోక్షణ, పూర్ణాహుతి శ్రీ వుష్పయాగం అత్యంత వైభవంగా జరిగినది. శాస్త్రోక్తంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని పద్మవిభూషణ్ మరియు అపోలో హాస్పిటల్స్ గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి దంపతులు తిలకించి ఆనందంతో తన్మయం చెందారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా అపోలో హాస్పిటల్స్ గ్రూప్ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి ప్రీతారెడ్డి, అపోలో హాస్పిటల్స్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి శోభన కామినేని,అపోలో హాస్పిటల్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సునీతారెడ్డి; అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి; వారి కుటుంబ సభ్యులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధన భట్టాచార్యులు, శ్రీమాన్ సముద్రాల శ్రీనివాసచార్యుల వారి పరివారం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు, నిర్వాహకులు దాదావుగా 4000 మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## ప్రధాని మోదీ పాలనకాకర్షితులై భాజపాలో చేరికలు...

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ...

#### సొంత గూటికి చేరిన మాజీ సర్పంచ్ సాటి శ్రీనివాస్ యాదవ్...



**బాలానగర్ మేజర్ న్యూస్ :** దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అమోఘమైన అభివృద్ధి జరుగుతుందని, అభివృద్ధిని చూసి నేడు బిజెపి పార్టీలోకి అనేకమంది ఆకర్షితులై బిజెపిలో చేరుతున్నారని భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పేర్కొన్నారు. ఆదివారం ఈ మేరకు డీకే అరుణ సమక్షంలో బాలానగర్ బీజేపీలోకి భారీగా చేరికలు జరిగాయి. పార్లమెంట్ ఎన్నికల వేళ మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో రాజకీయం రంజుగా సాగుతోంది. బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ఆధ్వర్యంలో పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. జడ్చర్ల నియోజక వర్గం బాలానగర్ లో బీఆర్ఎస్ పార్టీ కి చెందిన సుమారు 30 మంది నాయకులు, కార్యకర్తలు అరుణ ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. వీరందరికి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి సాధారంగా స్వాగత్తించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సాటి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ డీకే అరుణ గెలుపుతో పాటు బిజెపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. బిజెపిలో చేరిన వారిలో యాదవ సంఘం మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ సాటి శ్రీనివాస్ యాదవ్, బిసి నేత ఎడ్ల బాలవర్ధన్ గౌడ్, మాజీ గ్రంథాలయ కమిటీ ఛైర్మెన్, మాజీ వార్డ్ సభ్యులు గాండ్ల ప్రభాకర్, సూరారం మాజీ సర్పంచ్ పూడూరు లింగం, రంగాపురం రఘునాథ్ రెడ్డి, ఉల్కందకర్ మహేశ్వర్ జీ, నల్లవోతుల శ్రీకాంత్, సాటి నరేష్, భాగం రవి, భాగం శివ, బత్తుల శ్రీకాంత్ గౌడ్, భాగం శ్రీకాంత్, బంగూరి శ్రీశైలం, క. లక్ష్మి, సూరారం గ్రామస్తుడు సతీష్, పెద్దబాయి తాండకు చెందిన రవీందేర్ నాయక్ తో పాటు మరో 20 మంది ఉన్నారు.

## పాలమూరు ఎంపీగా అరుణమ్మను గెలిపించుకుంటాం

### బిజెపి నాయకులు ఎడ్ల బాలవర్ధన్ గౌడ్



**జడ్చర్ల, మేజర్ న్యూస్ :** జడ్చర్ల నియోజకవర్గంలో బీసీ నేతగా పేరు పొందిన జడ్చర్ల మండలం గొల్లపల్లి గ్రామ నివాసి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ ఆదివారం బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మహబూబ్ నగర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు ఎంపీ అభ్యర్థి డీకే అరుణ సమక్షంలో ఆయన బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాల వర్ధన్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనకు దేశ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పాలమూరు ఎంపీగా డీకే అరుణమ్మను గెలిపించుకుంటామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సైతం భారతీయ జనతా పార్టీ అత్యధిక ఎంపీ సీట్లు కైవసం చేసుకుంటుందని ఆయన ఈ సందర్భంగా బిజెపి నాయకులు ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ పేర్కొన్నారు. తనతోపాటు జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన కృష్ణారెడ్డి, తిరుపతి రెడ్డి, రఘునందన్ రెడ్డి, నవీన్ తదితరులు బిజెపి పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాపోతుల శ్రీనివాసులు, సాహితీ రెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పోమాల మాజీ సర్పంచ్ కృష్ణ.



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని పోమాల మాజీ సర్పంచ్ కొండనోళ్ళ కృష్ణ కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య వాసు యాదవ్ జహీర్ అక్తర్ లో ఆద్వర్యంలో చేరారు. గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న కృష్ణ కోలుకోవడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు ప్రజల అభివృద్ధికి సంక్షేమం కోసమే దోహదపడుతున్నాయి అని అన్నారు. తాను కూడా గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు.

# దైవ చింతనతోనే.. మానసిక ప్రశాంతత..

- జెడ్పిటిసి మోహన్ నాయక్, ఎంపీటీసీ సునీత శ్రీనివాస్ నాయక్
- అంజమ్మ తండాలో భక్తిశ్రద్ధలతో ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలు



**రాజాపూర్ :** దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని జెడ్పిటిసి సభ్యులు కాట్రావత్ మోహన్ నాయక్, ఎంపీటీసీ సభ్యులు విస్లావత్ సునీత శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం రాజాపూర్ మండలంలోని సింగమ్మగూడ గ్రామ పంచాయతీలో గల అంజమ్మ గడ్డ తండాలో శ్రీ వెంకటేశ్వర స్వామి తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ఆవరణలో పలు ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని అప్పుడే వారికి మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఆలయంలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు అంజమ్మ గడ్డ తండాలో ఇంటింటికి తిరుగుతూ ఉత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో హెూమ కార్యక్రమాలు, స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంజమ్మ గడ్డ తండా తోపాటు పరిసర ప్రాంత తండాల గిరిజన మహిళలు, గిరిజన యువకులు, నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హెూలీ పండుగను సాంప్రదాయాలతో నిర్వహించుకోవాలి - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

- ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలి.
- మద్యం సేవించి వాహనాలు నడపరాదు.
- లోతట్టు ప్రదేశాల్లో, చెరువుల్లో స్నానాలు చేయునప్పుడు జాగ్రత్తలు పాటించాలి.



**నారాయణపేట్ టౌన్ మేజర్ న్యూస్ :** హెూలీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. జిల్లా లోని ప్రధాన చౌరస్తాలో పోలీస్ బందోబస్తు, పోలీసు పికెట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అని నిరంతరం పోలీసు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని మరియు డ్రంకన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చేయడం చేస్తే చట్టరిత్య చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. జిల్లా ప్రజలు హెూలీ పండగకు రసాయన రంగులు వాడకుండా సురక్షితమైన రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. యువత హెూలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లల కార్యక్రమాలను గమనిస్తూ వారికి సరైన పద్ధతినీ తెలియజేయాలని సూచించారు. వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, రేష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, లాంటి కార్యక్రమాలను యువత మానుకోవాలని సూచించారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదని మైనర్ డ్రైవింగ్ చేసే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## బీడీ కార్మికులకు కనీస వేతనం 1000. బీడీలకు రూ.376.ఇవ్వాలి

- చనిపోయిన కార్మిక కుటుంబాలకు గ్రాటివీటి చెల్లించాలి
- బీడీ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ నోటీస్ అందజేత



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** చిన్నచింతకుంట మండల కేంద్రంలోని టి ఎస్ టి అనుబంధ తెలంగాణ బీడీ కార్మిక సంఘము బీడీ యజమానులకు ఆదివారం డిమాండ్ నోటీసు ఇవ్వడం జరిగింది. అంతకుముందు స్థానిక ప్రైమరీ స్కూల్ ఆవరణలో భారీ సభను నిర్వహించి ఊరేగింపుగా యజమానులకు డిమాండ్ నోట్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి నికి సంఘం అధ్యక్షులు డాక్టర్ పి యాదగిరి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా టి ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖలీల్. బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్ .బి ఎల్ యు టి యు. రాష్ట్ర అధ్యక్షులు. ఏ సిద్ధిరాములు. కే ఏ ఎం పి ఎస్ జాతీయ కన్వీనర్ బండారు లక్ష్మయ్య సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు చట్టప్రకారం కనీస వేతనము 1000 బీడీలకు 376 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చట్ట ప్రకారము పని మానేనా కార్మికులకు చనిపోయిన కార్మిక కుటుంబాలకు గ్రాటివీటి చెల్లించాలని డిమాండ్ చేశారు. యజమాని వాట పీఎఫ్ డబ్బులు యజమాని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. బీడీ కార్మికుల పోరాటానికి మద్దతుగా తెలంగాణ స్కూల్ స్వీపర్ల సంఘం అధ్యక్షులు జి . ఘట్టన్న. టి ఎఫ్ టి యు నాయకులు జలాల్ పాషా పాల్గొని ప్రసంగించారు. సభ ప్రారంభంలోనే భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల అమరత్వాన్ని స్మరించడం జరిగింది 2. నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రము లో కార్మిక నాయకులు లక్ష్మయ్య శంకర్, దావీదు, లక్ష్మి,, నాగరాజు, కురుమన్న, మహేందర్, జింకల రాజు, నాగులు, ఆనందం, లక్ష్మన్న, జానకి, హెూటల్ శీను ఆయా గ్రామాల బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి అదిక మెజారిటీ రావడానికి బూత్ స్థాయి ఏజెంట్ ల పాత్ర కీలకం.

### -పాలమూరు పార్లమెంటు అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** పార్లమెంటు ఎన్నికల్లో గ్రామ స్థాయిలో ఆశించిన స్థాయిలో మెజారిటీ రావాలంటే బూత్ స్థాయి ఏజెంట్ ల పాత్ర కీలకం అని పాలమూరు పార్లమెంటు అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రము లోని స్టార్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన బూతు లెవెల్ ఏజెంట్ లకు ఓటరు నమోదు గురించి తప్పు ఒప్పు లో గురించి ఓటింగ్ విధానం గురించి ఓటర్లను ఏవిధంగా వేయించాలి అని అవగాహన చేసే అంశాల మీద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బూత్ స్థాయి ఏజెంట్లు ప్రత్యేక చొరవ తీసుకుని ఓటర్లను ఇంటింటా తిరిగి కష్టపడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాసు యాదవ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్ ప్రవీణ్ రెడ్డి నీల్య నాయక్ నవాజ్ రెడ్డి వెంకటేష్ గౌడ్ హజహర్ అలీ బంక మల్లేష్ యాదవ్ శ్రీహరి మైనోద్దీన్ రవీందర్ రెడ్డి కొల్లి నర్సింహులు బంక ఆంజనేయులు గోపాల్ యాదవ్ భూపాల్ రెడ్డి సురేష్ భాస్కర్ నాయక్ నర్సింహులు సుధాకర్ రెడ్డి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456